

షాద్‌నగర్‌టౌన్ : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

## బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం సుభిక్షం

### ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్‌టౌన్, నవంబర్ 14: బీఆర్ఎస్‌తోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. మున్సిపాలిటీలోని 15వ వార్డుకు చెందిన 60మంది కాంగ్రెస్ నాయకులు మంగళవారం బీఆర్ఎస్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ఇంటింటికీ అందుతున్నాయని తెలిపారు. ఈ సమాచారాన్ని ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేసి కారు గుర్తుకు ఓట్లు వేసేలా అభ్యర్థించాలన్నారు. ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పార్టీలో చేరిన మూర్తి, సురేందర్ తదితర నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ ఎం ఎస్ నటరాజ్, కౌన్సిలర్ మానస, నాయకులు పాల్గొన్నారు.

**మీ నమ్మకాన్ని వమ్ము చేయను**

షాద్‌నగర్‌రూరల్ : మన నియోజక వర్గంలో చేసిన అభివృద్ధిని చూసి.. మరింత ప్రగతి బీఆర్ఎస్ నుంచే సాధ్యమని కాంగ్రెస్, బీజేపీ, వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా షాద్‌నగర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని దూసకల్ గ్రామ ఒకటో వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు రాజు, నర్సింహులు, శివకుమార్, కృష్ణయ్య, లింగంతో పాటు మరో 30 మంది మంగళవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలను కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మోసపూరిత మాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి కారుగుర్తుకు ఓటు వేసి మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ యాదయ్య, మండల ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, అశోక్, చంద్రశేఖర్, చాట్ల రమేశ్, నరహరి, బాలు, సంగెం నర్సింహులు, కుమార్, శంకర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు**

కేశంపేట మండలంలోని కాకునూరు, కంకరాళ్ల తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలో చేరిన వారికి తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీలో చేరిన వారిలో కాకునూరు, కంకరాళ్లతండా నుంచి సుమారు 50 మంది ఉన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీకి భారీ షాక్



మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న బీజేపీ నేత

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 14 : కూకట్‌పల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు ఆ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. ఎన్నికల వేళ పా ర్టీలు మారడం సహజమే కానీ.. ఆయా పార్టీలకు చెందిన సీనియర్ నేతలంతా బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావుకు స్వచ్ఛందంగా మద్దతు పలుకుతూ అనుచరులతో కలిసి గులాబీ జెండాను ఎత్తుకుంటున్నారు. వరుసగా సీనియర్ నేతలంతా పార్టీని వీడుతుండటంతో కాంగ్రెస్, బీజేపీ, జనసేన అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు.

**మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఆ పార్టీ జిల్లా నాయకులు**

మంగళవారం మంత్రి కేటీఆర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఏనుగుల తిరుపతి ఆధ్వర్యంలో బీజేపీ మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రటరీ అన్వర్, సెక్రటరీ దేవేందర్, అర్బత్, నియామత్, ఫరీద్, ఫతేనగర్ డివిజన్ జనరల్ సెక్రటరీ ఇబ్రహీంలతో పాటు వందమంది కాంగ్రెస్, బీజేపీ నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి సాధించిందని.. పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును భారీ మెజార్టీతో గెలిపించేందుకు పనిచేస్తామని తెలిపారు.

# అంతా గులాబీమయం

- కాంగ్రెస్, బీజేపీలను వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు, కార్యకర్తలు
- ఎన్నికల సమరంలో గులాబీ పార్టీ దూకుడు
- కొడంగల్, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో భారీగా చేరికలు
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు అంజయ్యయాదవ్, మెతుకు ఆనంద్, నరేందర్‌రెడ్డి

## సీఎం కేసీఆర్ హయాంలోనే సుపరిపాలన

### రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి మహేందర్‌రెడ్డి

బొంరాస్‌పేట, నవంబర్ 14 : సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో పాటు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సుపరిపాలన అందిస్తున్నారని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. బొంరాస్‌పేటకు చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు కార్యకర్తలు విజయకుమార్‌గౌడ్, శ్రీశైలం, బాలు, శ్రీకాంత్, మల్లేశ్ యాదవ్, నర్సింహులు, ప్రకాశ్, రమేశ్, రవి, దుర్గ, ప్రభాకర్, గంగాధర్, సంతోష్, సురేశ్, జగదీశ్వర్ తదితరులు మంగళవారం మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై ప్రతిపక్షాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రావణ్‌గౌడ్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

**మాయమాటలతో కాంగ్రెస్ మోసం**

కోస్గి : కొడంగల్ నియోజకవర్గంతో పాటు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని మంత్రి మహేందర్ రెడ్డి అన్నారు. చెన్నారం ఎంపీటీసీ జ్యోతీబాల్‌రాజ్ మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఆమెకు పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, సాయిలు, పోచప్ప, రవీందర్ రెడ్డి, నర్సిం హులు అన్నపూర్ణ, నిరంజన్‌రెడ్డి, రుద్రప్ప తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఆనంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

## బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి

### ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

మర్పల్లి, నవంబర్ 14 : ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేస్తూ బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బంట్వారం వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డితో పాటు 35 మంది నాయకులు మంగళవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాములు యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సుధాకర్‌గౌడ్, సీనియర్ నాయకులు బలవంత్‌రెడ్డి, పెద్ది అంజయ్య తదితరులు పాల్గొన్నారు..

## అభివృద్ధిని చూసి ఆదరించండి

### ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

దౌల్తాబాద్, నవంబర్ 14 : కొడంగల్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి కోరారు. మంగళవారం దౌల్తాబాద్ మండలానికి చెందిన దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు పల్లెవోని కృష్ణతో పాటు బసీరుద్దీన్, యూసుఫ్, మైనొద్దీన్, నసీరుద్దీన్, గఫూర్, అబ్దుల్, ఆజంపాషా, రాసూరి నర్సింహులు, రాసూరి వెంకటేశ్, రామప్ప, అయిలపు కృష్ణ మరో 20 మంది నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అన్నారు. ఆ తర్వాత పట్నం నరేందర్‌రెడ్డిపై సింధూరం వెంకటేశ్ రచించిన పాటకు సంబంధించిన సీడీని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452
★ Wanted Data Entry Operators/ Electricians at Tukkuguda. Salary: Rs.10,000/- to 18,000/- per month. Call: 8143977213.
NT-320786
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962